

సుదీర్ఘకాలం పాదయాత్ర చేసిన సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్కను అభినందిస్తున్న రాహుల్ గాంధీ




మనం

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 03 | జూలై | 2023 | పేజీలు : 7


# కాంగ్రెస్ జనగర్జన సక్సెస్

2లో





మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి అభినందిస్తున్న రాహుల్ గాంధీ, చిత్రంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



# కాంగ్రెస్ జన గర్జన సక్సెస్

**లక్షలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**

**3 లక్షలకు పైగా హాజరైనట్లు అంచనా**

**పొంగులేటిని పార్టీలోకి చేర్చుకున్న రాహుల్‌గాంధీ**

**అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా కదం తొక్కిన కార్యకర్తలు**

**పెన్షన్ 4 వేల ఇస్తామన్న రాహుల్ హామీకి అపూర్వ స్పందన**



**ఖమ్మం, జూలై 2(మనం బ్యూరో) :** కాంగ్రెస్ తెలంగాణ జన గర్జన సభ సక్సెస్ అయింది. లక్షలాదిగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వచ్చారు. 150 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం కాంగ్రెస్ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, ఆయన అనుచరులకు రాహుల్‌గాంధీ పార్టీ కండువాకప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఉదయం నుండి అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడా ఆగలేదు. సభను విజయవంతం చేశారు. దీంతో కాంగ్రెస్‌లో కొత్త జోష్ నెలకొంది. రాహుల్‌గాంధీ సభలో ప్రసంగిస్తూ పెన్షన్ 4 వేలు ఇస్తామని ప్రకటించడంతో సభికుల నుండి అపూర్వ స్పందన లభించింది.

మాజీ ఎంపీ పొంగులేటి చేరిక, సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సుమారు మూడు లక్షలకు పైగా జనం హాజరయ్యారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ అంతమంది జనంతో సభ నిర్వహించడం ఇదే తొలిసారి. ఏఐసిసి నాయకులు, భావి భారత ప్రధాని రాహుల్‌గాంధీ హాజరు కావడంతో యువత ఎక్కువగా హాజరయ్యారు. సభలో ఎటు వైపు చూసినా యువత కనిపించింది. బిఆర్ఎస్ బిజెపికి బి టీమ్ అని రాహుల్ అన్నప్పుడల్లా మంచి స్పందన లభించింది. కర్నాటకలో మాదిరిగానే తెలంగాణలోనూ విజయం సాధిస్తామని రాహుల్ ధీమా వ్యక్తం చేశారు. తొలుత పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా జిల్లాలోని పది సీట్లలో విజయం సాధించి ఇస్తామన్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఇంటికి పంపించేంత వరకు విశ్రమించేది లేదన్నారు. అనంతరం ప్రసంగించిన సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పాదయాత్రలో ప్రజలు చెప్పుకున్న సమస్యలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టి పరిష్కరిస్తామన్నారు.

**కేసీఆర్ రిమోట్.. ప్రధాని మోదీ చేతుల్లో ఉంది: రాహుల్**

కర్ణాటకలో అవినీతి భాజపా ప్రభుత్వాన్ని ఓడించినట్లే.. తెలంగాణలోనూ భారాస సర్కార్ను మట్టి కరిపిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఖమ్మంలో నిర్వహించిన తెలంగాణ జన గర్జన సభలో రాహుల్ పాల్గొన్నారు. తెరాస తన పార్టీ పేరును భారాసగా మార్చుకొని.. భాజపాకు బంధువుగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని, పోడు భూములు పంపిణీ చేస్తామని రాహుల్ ప్రకటించారు.

**రాహుల్ గాంధీకి ముద్దులు పెట్టిన గద్దర్**

ఖమ్మంలో కాంగ్రెస్ చేపట్టిన తెలంగాణ జనగర్జన సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాహుల్ గాంధీకి పార్టీ నేతలు సాదర స్వాగతం పలికారు. మరోవైపు రాహుల్ను ప్రజా గాయకుడు గద్దర్ ఆత్మీయంగా హత్తుకొని ముద్దులు పెట్టారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం

**ధరణికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**ఖమ్మం జనగర్జనలో గర్జించిన భట్టి విక్రమార్క**



**ఖమ్మం, జూలై 2(మనం బ్యూరో) :** కేసీఆర్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాల్సిందేనని, భారత్ జోడో యాత్రకు కొనసాగింపే ఈ పీపుల్స్ మార్చ్ యాత్ర అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. పాదయాత్రలో అందరి కష్టాలను తెలుసుకున్నామని ఆయన తెలిపారు. పీపుల్స్ మార్చ్ను ఆదిలాబాద్ నుంచి ప్రారంభించామని భట్టి పేర్కొన్నారు. దేశమంతా ఐక్యంగా ఉండాలని కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారన్నారు. పీపుల్స్ మార్చ్ భట్టి యాత్ర కాదు.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపిన యాత్ర అని ఆయన చెప్పుకొచ్చారు. అధికార మదంతో విర్రవీగుతున్న వారికి వ్యతిరేకంగా చేసిన ప్రజలు చేసిన యాత్ర అంటూ భట్టి విక్రమార్క చెప్పారు. ధరణికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని రైతులు తనతో అన్నారని భట్టి తెలిపారు. ఈ యాత్రలో కొండలు, గుట్టలు, బొగ్గు గనులు తిరిగాను. మన రాష్ట్రం వస్తే భూములు వస్తాయనుకున్నారు. కానీ పోడు భూములను లాక్కోడానికి ప్రయత్నాలు చేశారన్నారు. పాదయాత్రలో తనను అడుగడుగునా ప్రోత్సహించారని అన్నారు. ధరణిని రైతులు వ్యతిరేకిస్తున్నారని..ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు గళం వినిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపింటారు. కేసీఆర్ చేతల ప్రభుత్వం కాదని.. మాటల ప్రభుత్వమని మండిపడ్డారు. ధరణి అనే మహమ్మారిని తీసుకొచ్చారని.. ధరణికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలు చెప్పారని ఈ సందర్భంగా భట్టి చెప్పుకొచ్చారు. ధరణికి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారన్నారు. మన రాష్ట్రం వస్తే భూములు వస్తాయని అనుకున్నారని.. కానీ పోడు రైతులను భూముల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు జరిగాయన్నారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. పీపుల్ మార్చ్ పాదయాత్రలో తనను ప్రజలు అడుగుడుగునా ప్రోత్సహించారని భట్టి తెలిపారు. మాకు ఇల్లు ఇవ్వండి, మీ వెంట నడుస్తామని ప్రజలు అన్నారని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదివిన వారు, జాతీయ క్రీడాకారులు చిన్న చిన్న పనులు చేయడం ఈ పాదయాత్రలో కనిపించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితిని మారుస్తామని హామీ ఇచ్చారు. యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచిన 24లక్షల ఎకరాల భూములను ఏ ఒక్క ఎకరాను లాక్కున్న చూస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హృదయపూర్వకంగా సీఎల్పీ పక్షాన ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు

# ముగిసిన సీఎల్పీ నేత భట్టి పాదయాత్ర

**శ్రీశ్రీ సర్కిల్ నుంచి పాదయాత్రగా బహిరంగ సభకు వెళ్ళిన భట్టి విక్రమార్క**

**చివరి రోజు పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ప్రముఖులు**

**బ్యాండ్ మేళాలు, డప్పుల దరువులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు, మహిళా డప్పు కళాకారుల ఆటలు**

**ఖమ్మం, జూలై 2(మనం బ్యూరో) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం నాడు ఖమ్మంలో ముగిసింది. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నిర్వహించిన జన గర్జన బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 109 రోజులపాటు తెలంగాణలో మండుటెండలను సైతం లెక్కచేయకుండా, ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా ప్రజల ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం కోసం ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన పాదయాత్ర రథసారధి సిఎల్పీ నేత భట్టి విక్రమార్కను తెలంగాణ గర్జన సభ వేదిక పైన లక్షల మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యుల కరతాల ధ్వనుల కేరింతల ఆనందోత్సాహాల మధ్యన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శాలువా కప్పి ఘనంగా సత్కారం చేశారు. ఈ సుదీర్ఘ యాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సీఐపీ నేత భట్టి విక్రమార్కను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అభినందించారు. కాగా పాదయాత్ర చివరి రోజు ఆదివారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పట్టణంలోని శ్రీ శ్రీ సర్కిల్



నుంచి ఎస్సార్ గార్డెన్ వెనక నిర్వహించిన జన గర్జన సభకు వరకు బట్టి విక్రమార్క భారీ జన సందోహంతో పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో ఆయన సతీమణి మల్లు నందిని సైతం కదం తొక్కడం అందరిని ఆకట్టుకున్నది. శ్రీ శ్రీ సర్కిల్ నుంచి కొనసాగిన పాదయాత్రలో ఏఐసీసీ సెక్రెటరీ శ్రీధర్ బాబు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి, క్యాంపెన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితర కాంగ్రెస్ అగ్ర నేతలు బట్టి పాదయాత్రలో పాల్గొని 109 రోజుల్లో తెలంగాణను విజయవంతంగా చుట్టేసి కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ను ప్రజల్లో పెంచినందుకు అభినందనలు తెలిపారు. మూడు కిలోమీటర్ల పాటు కొనసాగిన పాదయాత్రలో వేలాది మంది కళాకారులు పాల్గొని తమ ఆట పాటలతో పాదయాత్రలో హుషారెత్తించారు. బ్యాండ్ మేళాలు డప్పుల దరువులు కళాకారుల విన్యాసాలు ప్రదర్శనలో ప్రజలను ఆకట్టుకున్నాయి. బ్రాహ్మణులు మారుమధ్యంలో భట్టి దంపతులకు ఆశీర్వచనం చేశారు. దారి పొడవున ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రకు బ్రహ్మరథం పలికారు.

# ఎల్ఈడి బల్బుల వాడకంతో విద్యుత్ ఆదా

## జిల్లా డిస్ట్రిబ్యూటర్ రమేష్

**మధిర,జూలై2(మనం న్యూస్):** విద్యుత్ వినియోగం నానాటికి పెరిగిపోతున్న ఈరోజుల్లో ఎల్ఈడి బల్బుల వాడకం ద్వారా కరెంటు పొదుపు చేయవచ్చు అని జిల్లా డిస్ట్రిబ్యూటర్ రమేష్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ వారి సహకారంతో బస్టాండ్ రోడ్ లోని కరెంట్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన ఎల్ఈడి బల్బుల క్యాంపులో కొనుగోలు చేసిన బల్బులకు 3 సంవత్సరాల వారంటీ ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరు గత మూడు నెలలలోని క్యాటగిరి 1 కింద ఉన్న కరెంటు బిల్లు తీసుకొని వచ్చి 125 రూపాయలకు 5 ఎల్ఈడి బల్బులను తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. అదేవిధంగా పనిచేస్తున్న పాత ఎర్ర బల్బులు మీ ఇంట్లో ఉన్నట్లయితే ఒక్కొక్క బల్బుకు పది రూపాయలు చొప్పున అందిస్తామని తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో మధిర కాంప్ ఇంచార్జి మాలతి, అభిజిత్ లతో పాటు విద్యుత్ వినియోగదారులు వ్యాపారి పురుషోత్తం, హోమియో హాస్పిటల్ డాక్టర్ కిలారు కామేశ్వరరావు, మాటూర్ ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో జనగర్జన సభకు వేలాదిగా తరలిన ప్రజలు

**తిరుమలాయపాలెం, జులై 2 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన గర్జన సభకు ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి బెల్లం శ్రీను ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండలం నుండి సుమారు 750 ఆటోలు 1000 ద్విచక్ర వాహనాలు డీసీఎం లు 30 వాహనాల్లో సుమారు 20వేల



మంది తరలి వెళ్లారు తొలిత కొక్కిరేణి గ్రామంలోని రామాలయంలో కొబ్బరికాయ కొట్టి రాలిని ప్రారంభించిన చావా శివరామకృష్ణ ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ అభిమానులు పొంగులేటి శ్రీనన్న అభిమానులు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంతో స్వచ్ఛందంగా ప్రజలు బహిరంగ సభకు వెళ్లారని ఆయన అన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపిటిసిలు సర్పంచులు బహిరంగ సభకు వెళ్లారు.



# ఘనంగా పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకలు

## ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపిన సండ్ర దంపతులు

## 80 మంది నిరు పేద పిల్లలకు అన్నదానం

**కల్లూరు టౌన్, జూలై 2(మనం న్యూస్):** కల్లూరు మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సండ్ర ప్రధాన అనుచరులు, పోట్రు ప్రవీణ్ 35 వ, జన్మదిన వేడుకలను, కల్లూరు లో ఆదివారం రాత్రి టీ జీ యం వషిప్స్ చర్చి లో ప్రార్థన అనంతరం బారికేక్ కట్ చేసి 80 మంది నిరు పేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర దంపతులు ప్రవీణ్‌కు చరవాణి ద్వారా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు టీ జీ యం వషిప్స్ చర్చి పాస్టర్ దంపతులు యునోష్ చంద్రలీల ప్రవీణ్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోట్రు కిరణ్ భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రవీణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరకొప్పు ప్రసాద్, గద్దె నరేష్, నాగిరెడ్డి,అంజి,కాటమనేని వెంకటేశ్వర రావు, చల్లగుండ్ల వెంకటేశ్వర రావు,సతీష్,బొమ్మల వేణు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# జనగర్జన సభకు మండల నాయకులు

**అన్నపురెడ్డిపల్లి జూలై 02 (మనం న్యూస్):** పిసిసి మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ సమక్షంలో చేరబోవు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ, పర్స వెంకట్ ఆధ్వర్యంలో మండలంలోని అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లి , పెంట్లం, మిగతా గ్రామాలతో 150 ఆటోలతో, 50 కార్లతో, కాంగ్రెస్ కార్యకర్తలు పొంగులేటి అభిమానులు బయలు దేరారు. మహా జనగర్జన సభను విజయ వంతం చేస్తామన్నారు.

# రామయ్యను దర్శించుకున్న మాజీ స్పీకర్

**భద్రాచలం, జూలై 2( మనం న్యూస్) :** ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ మాజీ శాసనసభ మాజీ స్పీకర్ మధుసూదనా చారి దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు..అర్చకుల ఆధ్వర్యంలో స్వాగతం పలికిన అనంతరం..వేద పండితులు శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు..మధుసూదనా చారి కి వేద ఆశీర్వచనాన్ని అందించారు..



# నేడు ఏఎంసీ చైర్మన్ గా బంధం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం

**మధిర,జూలై2(మనం న్యూస్):** గత కొంతకాలంగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అనేకమంది నాయకులు పోటీ పడగా ఎట్టకేలకు బోనకల్ మండలం చెందిన బంధం శ్రీనివాసరావు నియమితుల య్యారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బంధం శ్రీనివాసరావు మరియు పాలక వర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో భారీ సభను ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ సభను



మధిర మార్కెట్ యార్డ్ నందు నిర్వహించనుండగా సభ ఏర్పాటు స్థలాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఖమ్మంలో కాంగ్రెస్ జన గర్జన సభ అనంతరం నియోజకవర్గ స్థాయి సభను ఏర్పాటు చేయడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు. నూతనంగా ఏఎంసి చైర్మన్ గా ప్రమాణస్వీకారం చెయ్యనున్న బంధం శ్రీనివాసరావుకు మరియు పాలకమండలికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జన గర్జన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**మధిర,జూలై 2(మనం న్యూస్):** తెలంగాణ జన గర్జన సభకు మధిర మండలం దేశినేనిపాలెం గ్రామ నాయకులు ఆవుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న వాహనాలను జెండా ఊపి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూమాటి పెద్ద నర్సిరెడ్డి



ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిటాల నాగమల్లేశ్వరరావు , మరియు ఇతర ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో పలు కుటుంబాలు చేరిక

**ఎర్రుపాలెం,జూలై 2(మనం న్యూస్):** మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన సుమారుగా 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ చేసిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గానికి చేస్తున్న



అభివృద్ధికి ఆకర్షితులై ఎర్రుపాలెం ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీ తీర్థాన్ని తీసుకున్నట్లు వారు తెలియజేశారు. మునుముందు మండలంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు ఉంటాయని మధిర మాజీ ఏఎంసి చైర్మన్ చావా రామకృష్ణ అన్నారు

# జన గర్జన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు

**మధిర,జూలై 2(మనం న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నిర్వహించిన పీపుల్స్ మార్చ్ ముగింపు సభ సందర్భంగా ఖమ్మంలో నిర్వహించనున్న జన గర్జన సభ కు మధిర మండలం ఆత్కూరు గ్రామం నుంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బయలుదేరిన వెళ్ళన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.



## గురు పౌర్ణమి సందర్భంగా రంగనాథ ఆశ్రమంలో అన్నదానం

**దమ్మపేట, జూలై 2(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం వడ్లగూడెం శివారులో వేంచేసి ఉన్న శ్రీ రంగనాథ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడవ తారీకు సోమవారం గురు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముందుగా అభిషేకం గురు చరిత్ర పారాయణ షిరిడి సాయి నాధుని భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తదనంతరం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలియజేశారు అదేవిధంగా ఆశ్రమంలో షిరిడి సాయిబాబా మందిర నిర్మాణం జరుగుతుందని కావున భక్తులు మందిర నిర్మాణంలో భాగ్యస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు అలాగే ప్రతి గురువారం వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం గత కొంతకాలంగా నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా పెళ్లి రోజు గాని పుట్టినరోజులకు వికలాంగులకు వృద్ధులకు అన్నదానం చేయాలనుకునేవారు వారిని సంప్రదించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రంగనాథ ఆశ్రమ ట్రస్ట్ మరియు ఆలయ కమిటీ వారు పాల్గొనడం జరిగింది

## కెసిఆర్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు: ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం ,జూలై 2 (మనం న్యూస్ ) :** జన గర్జన సభకు వెళ్తున్న వాహనాలను అడుగడుగున అడ్డుకుంటూ భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నందు వాహనాలను అడ్డు కుంటున్న పోలీసులు. శాంతియుతంగా ఖమ్మం జన గర్జన కాంగ్రెస్ పార్టీ



సభకు ప్రజలు స్వచ్ఛందంగా వెళుతుంటే అవరోధాలు పెడుతున్నప్రభుత్వం, పోలీసు చర్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.రాబోయే ఆరు నెలల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.కెసిఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## జనగర్జన సభకు మండల నాయకులు....

**కరకగూడెం జూలై 02 (మనం న్యూస్):** పిసిసి మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ సమక్షంలో చేరబోవు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, చందా లింగయ్య దొర, చందా సంతోష,ఆధ్వర్యంలో



మండలంలోని కరకగూడెం, అనంతారం, వీరాపురం, మద్దులగూడెం, మిగతా గ్రామాలతో 50 ఆటోలతో, 50 కార్లతో, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు, పొంగులేటి అభిమానులు, మహా జనగర్జన సభను విజయవంతం చేయడానికి బయలుదేరడం జరిగిందన్నారు.

## జన గర్జన సభకు కదిలిన జనసంద్రం

**ఆళ్లపల్లి జూలై 2 (మనం న్యూస్) :** పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వారి అనుచర బృందం రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా తెలంగాణ జన గర్జన బహిరంగ సభకు ఆళ్లపల్లి మండలం నుండి మర్కోడు, నడిమి



గూడెం,బొడైకుంట,ఆడవిరమవరం , పలు గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆదివారం ఖమ్మం కు అధిక సంఖ్యలో బయలుదేరరు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుపడిగ సమ్మయ్య, తెల్లం జాని, చంద్రం, గంగరాజు, నరసింహారావు, సత్యనారాయణ, మండల అధ్యక్షులు రామ నరసయ్య, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైన్యం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 6 నుండి గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

### – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 2 (మనం ప్రతినిధి):** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం కొత్తగూడెం శేషగిరి భవన్ లో జిల్లా అధ్యక్షులు అమర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి మరియు పరిశుభ్రం చేస్తూ రెక్కలు ముక్కలు చేస్తూ ఆశిద్దాన్ని



సైతం అన్నం తేనే చేత్తో ఎత్తి పారవేస్తున్న కార్మికుల కనీస వేతన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన 26 వేలు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేయటం దురదృష్టకరమని అన్నారు .అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ మాట్లాడుతూ జులై 6 నుంచి జెఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర మొత్తం అన్ని రకాల పనులు బంద్ చెస్తూ సమ్మె పిలువు మేరకు జిల్లా లో అన్ని గ్రామ పంచాయతీ లో ఎంపిఓ, డిపిఓలకు సమ్మె నోటిస్ అందించామని , బిఆర్ఎస్ అనుబంధ సంఘాలతో పాటు ఏఐటీయూసీ సిఐటియు ఇతర సంఘాలు మద్దతుతో సమ్మె జరుతున్న నేపథ్యం లో ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26,500 వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ 10 లక్షలు , పిఎఫ్ గ్రాడ్యూటీ 10 లక్షలు , పెన్షన్ 10 వేలు , హెల్త్ కారడ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి మురళి , ప్రధాన కార్యదర్శి ఎండి యాసుఫ్ , సురేష్ , కిషోర్ , మంజుల , సారయ్య , సున్నం జ్యోతి పాల్గొన్నారు.



## లక్ష్మీదేవిపల్లి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా నిమ్మకాయల సాంబశివరావు

### – ఎమ్మెల్యే వనమా సమక్షంలో ఏకీగ్రీవ ఎంపిక

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 2 (మనంప్రతినిధి) :** లక్ష్మీదేవిపల్లి మండలం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ గా నిమ్మకాయల సాంబశివరావును కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రక్రియ పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేంద్రరావు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ భూక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాష, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, నాయకులు ఎంఎ రజాక్, కాసుల వెంకట్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబు రావు, మూర్తి, సర్పంచులు తాటి పద్మ, బలరాం, కోరం చంద్రశేఖర్, ప్రశాంత్, మంగ, లలిత, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, మాచర్ల వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు పూర్ణ, ఎగ్ బాల్, ఐ కే సత్యనారాయణ, కొంపెల్లి వెంకన్న, డైరెక్టర్ బోడారాములు, తాటి తిరుమలేష్, చిన్న మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జూలై 6న గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెను జయప్రదం చేయండి

**దమ్మపేట, జూలై 2(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం 31 గ్రామపంచాయతీ వర్కర్స్ ఆధ్వర్యంలోసమావేశం దమ్మపేటలో నిర్వహించినారుఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కర్ రావు మాట్లాడుతూజులై 6న గ్రామ పంచాయతీ వర్కర్స్ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అలాగేగ్రామపంచాయతీ కార్మికులకు. నెలకు 24 వేల రూపాయలు ఇవ్వాలని .ఆరోగ్య భద్రత కల్పించాలని .ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని .ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని .మి న్యాయమైన హక్కులను సాధించాలని సమ్మె తప్ప వేరే మార్గం లేదని ఆరో తారీకు నుంచి తలపెట్టిన సమ్మెను ప్రతి కార్మికుడు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని మీ న్యాయమైన హక్కులను సాధించుకొనుటకు అవసరమైతే జైలుకి ప్రాణం త్యాగానికైనా సిద్ధపడాలని అనేక ఒడిదుడుకులను తట్టుకొని మన హక్కులను సాధించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తంగెళ్ల ముడీ శివకృష్ణ. ప్రభాకర్ వెంకటేశ్వరరావు రాంబాబు బసవయ్య రామకృష్ణ మోహనరావు అన్నవరం రాములు ఆకుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## పెరిక సంఘం ఆధ్వర్యంలో వైభవంగా వన భోజన మహోత్సవం..

**కరకగూడెం జులై 2 మనం న్యూస్):** పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా వన భోజన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాభిశీల(బొడ్రాయి), గ్రామ దేవతల వద్ద పాడి పంటలు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ దేవత వద్ద మేకలను, కోళ్ళతో మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా కులస్థులు చెట్లలోకి వెల్లి వన భోజనాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ సంఘం మండల అధ్యక్షులు చిట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పని శ్రీనివాసరావు, మండల నాయకులు బైరిశెట్టి చిరంజీవి, బుడగం



రాము, చిట్టి సతీష్, వైద భిక్షపతి, తిప్పని కృష్ణారావు, చిట్టి శ్రీను, బైరిశెట్టి సూర్యం, హేమంత్, పూజారి రమేష్ పాల్గొన్నారు.

# జనగర్జన సభకు అన్నీ అడ్డంకులే

## – సభలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపిన ప్రజానీకం





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 2(మనం ప్రతినిధి ):** సిఎల్పీ నాయకులు మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ యాత్ర ముగింపుతోపాటు రాష్ట్రంలో సంచలనం కలిగిస్తున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రానున్న సందర్భంగా ఏర్పాటు చేసిన తెలంగాణ జనగర్జన సభను అడ్డుకునేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ పోలీస్ యంత్రాంగంతో పాటు, మోటారు వాహనాల తనిఖీ అధికారులతో శనివారం నుండే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు చోట్ల తనిఖీ శిబిరాలను ఏర్పాటు చేసి ఎక్కడి వాహనాలను అక్కడే ఆపుచేసి సభకు అడ్డంకులు కల్పించారు. ఈ విషయాన్ని పొంగులేటి ఆదివారం వేకువజామునే మీడియా ద్వారా బహిర్గతం చేసి బిఆర్ఎస్ ప్రభుత్వం సభను అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. భద్రాచలం నుండి మొదలుకొని సుజాతనగర్, జూలూరుపాడు, ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు తదితర స్టేషన్ల పరిధిలో వాహనాలను ఎక్కడకక్కడ కేసులు నమోదు చేశారు. భద్రాద్రి జిల్లాలో ప్రజలను ఖమ్మం సభకు తరలించేందుకు, నల్లగొండ జిల్లా నుంచి తెప్పించిన వాహనాలను జూలూరుపాడు వద్ద వేశారు. పొంగులేటి ఆరోపించనట్లుగానే, శనివారం రాత్రి నుంచి పోలీసులు అధికార యంత్రాంగం సభకు ప్రజలను తరలించేందుకు ఏర్పాటు చేసిన వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయడంతో టిపిసిసి కార్యదర్శి ఎడవల్లి కృష్ణ, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఇప్పుడు ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తున్న అధికారులకు శంకరగిరి మాన్యాలు తప్పవని తీవ్రప్రజాలలతో హెచ్చరికలు జారీ చేశారు. నాయకులు పదవీ కాలం ఐదేళ్ళేనని కానీ ప్రభుత్వాన్ని నడపాల్సింది అధికారులేనని, ఎలాంటి పక్షపాతం చూపించకుండా అధికారులు వ్యవహరించాలని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తున్న పోలీసులు ఎక్కడిక్కడ చెక్ పోస్ట్ లు పెట్టి జనగర్జన సభకు ప్రజలను తీసుకోని వెళ్తున్న వాహనాలను ఆపి పత్రాల తనిఖీ పేరిట కాలయాపన చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరచేత్తో సూర్యుడిని అడ్డుకోవాలనుకోడవం ఎంత అవివేకమో వాహనాలను ఆపి కాంగ్రెస్ సభకు వెళ్లే ప్రజలను అడ్డుకోవాలానుకోవడం కూడా అంతే అవివేకమన్నారు. అవసరం అయితే పాదయాత్రగా బయల్దేరి వెళ్ళైన జనగర్జన సభను జయప్రదం చేస్తామని, ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జనలో చేసే కరతాళధ్వనులతో హైదరాబాద్ లో ఉన్న నియంత సీఎం కేసీఆర్ కు వినపడేలా చేస్తావన్నారు.పాలక ప్రభుత్వం జనగర్జన సభకు ఎన్ని అవాంతరాలు కల్పించాలని ప్రయత్నించినా, జిల్లా నుండి సభకు వెళ్లేందుకు ప్రజలు ఉత్సాహం చూపారు. చాలా రోజుల తర్వాత జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఖమ్మం జిల్లాలో సభ నిర్వహించడం, ఇంతకాలం అధికారం లేక డీలా పడిన కాంగ్రెస్ పార్టీలోకి అంగ అర్థబలమున్న ధీటైన నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరేందుకు సిద్ధపడటంతో కాంగ్రెస్ పార్టీలో నూతనోత్తేజం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపల్లి రాజశేఖర్,సీనియర్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, భాగం.మోహన్ రావు, రామనాథం, లోశెట్టి. నాగార్జున,చంద్రరావు, నాగేశ్వరరావు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చల్లగా చూడమ్మా....

## వైభవంగా వనభోజన మహోత్సవం...





**కరకగూడెం జులై 2 (మనం న్యూస్):** చిరుమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీ నందుఆదివారం అంగరంగ వైభవంగా వన భోజన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతల వద్ద పాడి పంటలు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ దేవత వద్ద మేకలను, కోళ్ళతో మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా చెట్లలోకి వెల్లి వన భోజనాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సమ్మయ్య ఇల్లందుల పిచ్చయ్య ,ఇల్లందుల సత్యం, ఏసుబాబు, వెంకన్న, శ్రీను, నరేష్, అర్జున్, సుకుమార్,(నాని) నరసయ్య, శివశంకర్ (సిద్దు), వేల్పుల వినోద్ కుమార్ సర్వేశ్వరరావు, వావిలాల సాయి గణేష్, ఇల్లందుల సురేష్, స్రవంతి సమ్మక్క ,రమణ, మానస, చిట్టి, శ్రీనమ్మ, లక్ష్మి, లక్ష్మి, పాపమ్మ, నాగలక్ష్మి, సమ్మక్క, నాగేంద్ర, శ్రీలత,పూజ, అన్నపూర్ణ, సంధ్య, శిరీష, బేబీ, చిన్ని, స్వీటీ, లక్షిత, దీక్షిత, గౌతమ్ శ్రీరామ్, లవ్లీ, బన్నీ, రక్షిత్, నందు, వెస్లీ , యువన్, సోమిడ్డి , సంజన,స్పందన వినోద్ ,వెంకటేష్, పడిదల వెంకటేష్, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.



# చర్ల మండలంలో విస్తృతంగా ఇంటింటికి బిజెపి

## రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి



**చర్ల, జూలై 2 (మనం న్యూస్ ) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి తొమ్మిది ఏండ్లు పాలన పూర్తి అయిన సందర్భం గా బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలలోకి చేరవేసెందుకు చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రంమాన్ని ఆదివారం చర్ల మండలం లో చర్ల టౌన్,సి కత్తిగూడెం,జీపీ పల్లి,మొగళ్ళ పల్లి,కొత్తపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిది గా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలియచేస్తూంటే మంచి స్పందన వస్తుందని,అధికార ప్రభుత్వ మోసాలను, లిక్కర్ స్కామ్,భూ మాఫీయా,ఇసుక మాఫియా,డ్రగ్స్ మాఫీయా కు పాల్పడుతున్న అధికార పార్టీ అవినీతి నిప్రజలు గ్రహిస్తున్నారని,రానున్న రోజుల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, దానికోసం కార్యకర్తలందరు సీనియర్ నాయకుల సలహాలతో, సమన్వయంతో కలసి పని చేయాలన్నారు. అధికార పార్టీ ని ఎదిరిస్తూ ,అక్రమ కేసులకు భయపడకుండ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,370 డి ఆర్టికల్ తో జమ్మూ కాశ్మీర్ లో సంక్లిష్ట పరిస్థితుల నుండి సాధారణ స్థితికి తీసుకొచ్చామని,అలాంటిది తెలంగాణాలో అధికారం చేపట్టడం అంత కష్టం ఏమి కాదని,దేశం లో మోడి పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంటే కేసీఆర్ పాలన అవినీతి కి ఆదర్శం గా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతి కుమార్,అల్ప కాలిక విస్తారిక్ చిక్కం మోహిని,మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,ఎడవల్లి శేషగిరి రావు,కార్యదర్శి ఆలెం సమ్మయ్యా, కొండేటి చంద్ర శేఖర్,పాయల లక్ష్మి,ముత్యాల తాతాజీ,చిడెం జగన్,రాచకొండ అనిల్ కుమార్,పగడాల శ్రీధర్,గుమ్మల వేణు,మునిగెల రమణయ్యా,సతీష్ రెడ్డితదితరులు పాల్గొన్నారు ,




# గంజాయి మత్తు లో రౌడీ మూకల ఆగడాలు

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 2 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్లో ఆదివారం ఉదయం 8గంటలకు బైపాస్ రోడ్ లో ఉన్న పాన్ షాప్ లో ముగ్గురు వ్యక్తులు సిగరెట్లు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా వెళుతుంటే షాప్ యజమాని డబ్బులు అడుగగా, మా దగ్గర డబ్బులు అడుగుతావా అంటూ దాడి చేశారు. తరువాత ఎదురుగా ఉన్న బిరియాని హోటల్ కు వెళ్లి హోటల్ యజమానినీ ఆర్థిక విషయాలపై 72 సంవత్సరాల వృద్ధుడి పై పిడిగుద్దులు గుద్దగా , అతని భార్య మద్యలో ఆపి భర్తను గేట్ బయటికి పంపగా, నాగరాజు ఎదురుగా ఉన్న చికెన్ షాప్ దగ్గరకు వెళ్లగా, ఏరా చికెన్ షాప్ వాళ్లు నిన్ను రక్షిస్తారా అంటూ చికెన్ షాప్ వారిపై దాడి చేశారు. అక్కడ జనాలు గుమికూడగా వారు వచ్చిన మోటార్ సైకిల్ ను అక్కడే వదిలి వెళ్లారు. అక్కడివారు 100 కు డయల్ చేయగా వారు వచ్చి మోటార్ సైకిల్ ను స్వాధీన పరచుకున్నారు, పరిశీలించగా అందులో గంజాయి దొరికింది. ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోడీ నాయకత్వం భారత్‌కు శ్రీరామ రక్ష

**తొర్రూర్, జూలై 02(మనం న్యూస్);**ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన 9ఏళ్ళు పూర్తయిన సందర్భంగా బీజేపీ చేపట్టిన మహాసంపర్క అభియాన్ లో బాగంగా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక పద్మశాలి బజార్, శివాజీ నగర్,గొల్ల బజార్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ప్రపంచ అగ్ర దేశాల సరసన నిలిచింది అని తెలిపారు.మోడి నాయకత్వంలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉందని తెలిపారు.మోడీ ఈ నెల 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,అల్పకాలిక విస్తారక్ వినోద్



కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,రాయపురం రాజ కుమార్,వినయ్ శర్మ,నూకల నవీన్, కుమ్మరి కుంట్ల శివ,పప్పుశెట్టి సంతోష్,రాజు, రాజేందర్, జగదీష్, అభిషేక్ పాల్గొన్నారు.

# జిపి కార్మికులను పర్మినెంట్ చేయాలి

## ఈ నెల 6న రాష్ట్ర సమ్మెను జయప్రదం చేయండి
## సిఐటియు జిల్లా నాయకులు ఏటుకూరి రామారావు పిలుపు

**నేలకొండపల్లి, జూలై 2 (మనం న్యూస్) :** గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఏటికూరి రామారావు డిమాండ్ చేశారు. ఈ నెల 6న జరిగే గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మెను జయప్రదం కోరుతూ ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఆవరణంలో సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని పిఆర్సిలో నిర్ణయించిన ప్రకారం ప్రతి కార్మికుడికి 19 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 51 జీవో నెంబర్ ను సవరించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600, పంప్ ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్, కారు డ్రైవర్, కారోబార్లు, బిల్ కలెక్టర్లకు 19వేల రూపాయల వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని కార్మిక చట్టాలను వర్తింపజేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి



సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆదివారం, ఇతర పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. ఇకనైనా ప్రభుత్వం జిపి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల స్పందించాలని లేనియెడల కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్మికులు లక్కం రామారావు, రహమతుల్లా, కందుల బాబు, పొంగూరు నాగరాజు, ఎస్ కే సైదులు, అనిత, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం స్వీపర్లకు నెలకు రూ.27 వేలు చెల్లించాలి

## సిపియం డిమాండ్

**నేలకొండపల్లి, జూలై 2(మనం న్యూస్) :**ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్లకి నెలకు రూ. 27,000 వేతనం ఇవ్వాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పాఠశాల పార్ట్ టైం స్వీపర్లు చేపట్టిన రెండవ రోజు దీక్ష శిబిరాన్ని ఆదివారం సిపిఐ(ఎం) మండల ప్రతినిధి బృందం సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలకు రూ. 4 వేలు వేతనం ఇచ్చి పార్ట్ టైం స్లీపర్లతో వెట్టిచాకిరి చేయించుకోవడం దారుణమన్నారు. పెరిగిన నిత్యవసర ధరలు, ఖర్చులు రీత్యా నాలుగు వేల రూపాయలు ఏ మేరకు సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. పేరుకి పార్ట్ టైమ్ స్వీపర్లే గానీ వారిని పాఠశాలలో పూర్తి కాలం పని చేయించుకుంటున్నారని విమర్శించారు. పాఠశాలలో ఫుల్ టైమ్స్ స్వీపర్లుగా చేస్తున్న వారిని ఫుల్ టైం స్లీపర్లుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 45 జీవో ప్రకారం తొలగించిన స్వీపర్ల స్థానంలో వారి వారసులను నియమించాలని, లేదా తొలగించిన స్వీపరుకి 10 లక్షలు ఎక్స్ గ్రే షియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం మండల నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, స్వీపర్ల సంఘం నాయకులు ఎస్కే ఖాదర్ బాబు, రాంబాబు, సుకియ, రాములు, చారి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు విజయమ్మ ఆర్థిక సాయం

**నేలకొండపల్లి, జూలై 2(మనం న్యూస్):** మండలంలోని వివిధ గ్రామాలలో అనారోగ్యం, వివిధ కారణాలతో ఇటీవల మరణించిన 98 బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ ఆదివారం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. చెరువు మాదారం, నాచేపల్లి, మంగాపురంతండా, మండ్రాజుపల్లితండా గ్రామాల్లో ఆమె విస్తృతంగా పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, నేలకొండపల్లి, రాజారాంపేట సొసైటీ చైర్మన్లు కోటి సైదారెడ్డి, పగిడిపత్తి శ్రీను, నంబూరి సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు, నాచేపల్లి మంగాపురం తండ సర్పంచ్ లు మందడి రాజేష్, భూక్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్



# ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గా జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

**తొర్రూర్ జులై 02 (మనం న్యూస్ );**ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కేసముద్రం అడ్డా ఆటో యూనియన్ నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మంగళపెల్లి పల్ల వెంకన్న, అనంతరం కమిటీ సభ్యులు అందరూ కలిసి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా తొర్రూరు జడ్పీటీసీ – మహబాద్ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు (అఇఖి డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజ్, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, పుష్పనాధం, యూనియన్ నాయకులు నక్క లక్ష్మణ్, మంగళపెల్లి స్వామి, విష్ణు, రామచంద్రయ్య, కన్నీ, దేవయ్య, ప్రతాప్, వెంకన్న, యాకయ్య, సాయి, రవి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**పెద్దవంగర, జులై 2, (మనం న్యూస్) :** ఖమ్మంలో జరిగే రాహుల్ గాంధీ భారీ బహిరంగ జన గర్జనకు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు, ఆదివారం రోజున ఖమ్మం నడిబొడ్డున జరిగే జనగర్జన భారీ బహిరంగ సభలో పాలకుర్తి ముద్దుబిడ్డ ఎన్నారై అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ముద్దసాని సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు, టిఆర్ఎస్ ప్రభుత్వం పై యుద్ధం మిగిలే ఉన్నది ఇక ముందు కాస్కో అంటూ యువతరం కదం తొక్కారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్యామ్, సీతారాం నాయక్ మద్దెల యాకయ్య, సమ్మయ్య, మద్దెల సైదులు, వల్లూరి యాకయ్య, వినోద్ శ్రీను, క్రాంతి తదితరులు ఉన్నారు.

# 5 న స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ల ఎంపిక

**మరిపెడ, జూలై 02(మనం న్యూస్):** స్పోరట్స్ స్కూల్ లో ప్రవేశం కోసం మరిపెడ మండల స్థాయిలో ఈ నెల 5 వ తేదీన ఎంపిక జరుగుతుందని ఎంఈవో పూల్ చంద్ ఓ ప్రకటనలో తెలిపారు. 4 వ తరగతి ( 01-09-2013 నుంచి 31-08-2014 మధ్య పుట్టినవారు 3వ తరగతి ఉత్తీర్ణులు మాత్రమే) 5 వ తరగతి లో ( 01-09-2012 నుంచి 31-08-2013 మధ్య పుట్టినవారు మాత్రమే 4వ తరగతి ఉత్తీర్ణులు) ప్రవేశం కావాల్సిన విద్యార్థులకు స్థానిక జడ్పీహెచ్ ఎస్ మరిపెడలో ఉదయం 9.00 గంటల నుంచి 12.00 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ జనన ధృవీకరణ పత్రంతో హాజరుకావాలని ఫిజికల్ టెస్ట్ ప్రావీణ్యం ఆధారంగా జిల్లా స్థాయి కి పంపడం జరుగుతుందని పూల్ చాంద్ ఎంఈవో తెలియజేశారు. ఈ ఎంపికలో మండల పరిధిలోని పీడీ, పీఈటీలు పాల్గొని ఉత్తమ క్రీడాకారుల ను జిల్లా స్థాయి కి పంపాలని సూచించారు. వివరాలు కు స్థానిక ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు, డీఎస్. శంకర్ నాయక్ లను సంప్రదించాలని కోరారు.